**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.18-11-2017.**

# <u>క్వారీలో పనిచేస్తూ ఐరెన్ వస్తువులు దొంగతనానికి పాల్పడిని ముగ్గురు నిందితులు అరెస్ట్</u>

***వారివద్ధనుండి సుమారు రూ.10 వేలు విలువ చేసే ఐరన్ వస్తువులు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.18.11.2017న విజయవాడ సి.సి.యస్ పోలీసులకు అందిన సమాచారం మేరకు కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నంకు చెందిన 1) సూర పళని (33), 2) వెంకటాచెలమ్ పెరుమాళ్ళు (37), 3) వెంకటాచెలమ్ మాణిక్యమ్ (20) అనే వారిని విజయువాడ, ఒన్‌టౌన్, యమ్.కె బేగ్ మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోనికి తీసుకొని విచారించడం జరిగింది.

విచారణలో పై నిందితులు ఇబ్రహీంపట్నం పరిధిలోని కంకర క్వారీలో డ్రిల్లింగ్ పనిచేసేవారు. వీరు చెడు వ్యసనాలకు అలవాటుపడి తేలిగ్గా డబ్బు సంపాదించేందుకు నేరాలను మార్గంగా ఎంచుకుని ఈ క్రమంలో నవంబర్ నెలలో సుమారు పదిరోజుల క్రిందట వీరు పనిచేస్తున్న క్వారీలో రాత్రిసమయంలో క్వారీలోకి ప్రవేసించి ఎవరికీ అనుమానం రాకుండా క్వారీలోని కంప్రెసర్ జాకీలు, ఐరన్ రాడ్డులు, డ్రిల్లింగ్ మోటార్లను దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి అయినది.

ఈ క్రమంలో సిసిఎస్ పోలీసువారికి నిందితుల గురించి అందుకున్న పక్కా సమాచారం ఆధారంగా ది.18.11.17న విజయవాడ, ఒన్‌టౌన్, యమ్.కె బేగ్ మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి క్వారీలో దొంగతనానికి పాల్పడిన సుమారు రూ.10 వేలు విలువ చేసే ఐరన్ వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --